తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
3 ఏప్రిల్ 2025
పేజీలు : 08

### కేవీపీఎస్ జిల్లా వర్క్ షాప్‌ని
## జయప్రదం చేయాలి

- కేవీపీఎస్ ఆద్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



**యాలాల ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** యాలాల మండలం లక్ష్మి నారాయణ పూర్ చౌరస్తా లో జిల్లా వర్క్ షాప్ ని జయప్రదం చేయాలనీ కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య పిలుపు నిచ్చారు. బుధవారం కేవీపీఎస్ ఆద్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనాన్ని రూపుమాపడానికి ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సన్నద్ధం చేయడానికి ఏప్రిల్ 3న జరుగే కేవీపీఎస్ జిల్లా వర్క్‌షాప్ సమావేశానికి కేవీపీస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపెట్ల స్కైలాబ్ బాబు తాండూర్‌కు రానున్నట్లు మిగతా 2లో..



## ప్రశ్నించే గొంతులు - పాలకుల అణచివేత సభను విజయవంతం చేయండి 2

గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్యకిరణ్ గోడపత్రిక ఆవిష్కరణ



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ... తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన విశ్వనగరాన్ని, తెలంగాణ రాష్ట్రాన్ని దాటి ప్రస్తుతం జాతీయ స్థాయిలో రావణకాష్టమై రగులుతున్న అతిపెద్ద సంఘటన. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం అన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వం లేని ప్రతిష్టకు దిగుతుండడంతో సరస్వతీ నిలయంగా వెలుగొందుతున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ... ప్రస్తుతం నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు, పోలీసుల దాష్టీకంతో గత నాలుగు రోజులుగా రావణకాష్టమై రగిలిపోతుంది. రాష్ట్ర ఖజానాను నింపడానికి తమకు గచ్చిబౌలి పరిధి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మి సొమ్ము చేసుకోవడం తప్ప మరో దారి లేదన్నట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ముందుకు సాగుతుండడం... ఆసియా ఖండంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయంగా బాసిల్లుతున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉనికిని కాపాడుకోవడం కోసం, ప్రకృతి ఒడిలో నెలకొన్న విశ్వవిద్యాలయం వాతావరణాన్ని కలుషితం కాకుండా కాపాడుకునే క్రమంలో విద్యార్థులు సైతం వెనక్కి తగ్గకపోవడంతో విశ్వవిద్యాలయం ఘటన కాస్త జాతీయ స్థాయిలో పతాక శీర్షికై కూర్చుంది.

# రావణ కాష్టంలా..

## హైదరాబాద్ సెంటల్ యూనివర్సిటీ

### హెచ్‌సియు విద్యార్థులపై పోలీసుల దాష్టీకం

- వీపులపై విరుగుతున్న లాఠీలు
- అధికారుల అష్టదిగ్బంధంలో సెంట్రల్ యూనివర్సిటీ
- పెరుగుతున్న జాతీయస్థాయి మద్దతు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (జనంసాక్షి) :** మెయిన్‌లో..




### పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై
## సమగ్ర విచారణ జరిపించాలి

- ప్రవీణ్ పగడాల హత్యపై సీబీఐతో విచారణ చేపట్టాలి
- పట్నం నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ దినాకర్
- పట్నంలో క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 (జనం సాక్షి) :** ప్రవీణ్ పగడాల హత్యపై సమగ్ర విచారణ జరిపించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ దినాకర్ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా బుధవారం నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో 500 మందితో శాంతి ర్యాలీని నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన క్రైస్తవ మత బోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల నియోజకవర్గ, మండల పాస్టర్లు, సంఘస్తులు నిరసన వ్యక్తం చేస్తూ, తమ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ దినాకర్, నియోజకవర్గ క్రిస్టియన్ మిగతా 2లో..

## సన్నబియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి**



**కీసర, ఏప్రిల్ 02 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పంపిణి పథకం అమలు తీరును దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కీసర లో తటాకం వెంకటేష్ శర్మ రేషన్ షాపును బుదవారం సందర్శించి, ప్రారంభించిన కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడం సంతోషకరమైన విషయం అని ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి అన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయం

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి
- బొంరాస్ పేట, దుద్యాల మండలాల్లో సన్న బియ్యం పంపిణీ షురూ

2



# ప్రశ్నించే గొంతులు - పాలకుల అణచివేత సభను విజయవంతం చేయండి

**అల్వాల్, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** అల్వాల్‌లోని పాలమూరు సంఘం ఆధ్వర్యంలో యాదమ్మ నగర్ వాసులతో గద్దర్‌కు విడదీయరాని బంధం ఉందని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్యకిరణ్ పేర్కొన్నారు. ఏప్రిల్ 6న ప్రజాయుద్ధ నౌక గద్దర్‌పై కాల్పులు జరిగిన దినాన్ని పురస్కరించుకుని, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ప్రశ్నించే గొంతులు – పాలకుల అణచివేత" అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పాలమూరు, యాదమ్మ నగర్ వాసులు అందరూ హాజర కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యాదమ్మ నగర్ చౌరస్తాలో గద్దర్ విగ్రహం వద్ద గోడపత్రికను ఆవిష్కరించారు. సూర్యకిరణ్ మాట్లాడుతూ, గద్దర్‌కు పాలమూరు ప్రాంత ప్రజలతో గత 40 సంవత్సరాలుగా గాఢమైన అనుబంధం ఉందని గుర్తుచేశారు. గద్దర్ ఆధ్వర్యంలో యాదమ్మ నగర్‌లో గుడిసెలు ఏర్పాటు చేయించి, అక్కడి ప్రజల కోసం ఓ పాఠశాలను కూడా స్థాపించేందుకు కృషి చేశారని తెలిపారు. పాలమూరు ప్రజల సంక్షేమం కోసం గద్దర్ కుటుంబం ఎప్పుడూ అండగా నిలిచిందని, అందుకే ఈ ప్రాంత ప్రజలకు ఆయనతో ఎనలేని అనుబంధం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు ప్రజా సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కబ్జాలో వున్న ప్రతి కుటుంబానికి 60 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలి

## సిపిఐ మండల కార్యదర్శి మెలుగు నరసింహా




**ఇబ్రహీంపట్నం, మార్చి 2 (జనంసాక్షి) :** భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఇబ్రహీంపట్నం మండల సమితి సమావేశం మండల కార్యదర్శి మెలుగు నర్సింహా అధ్యక్షతన రాయపోల్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై ప్రసంగిస్తూ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు పోల్కంపల్లి నాగనపల్లి రాయపోల్ ముక్కునూర్ గ్రామాల్లోని ఇండ్లు లేని నిరుపేదలకి ఇప్పుడు రామోజీ ఫిల్మ్ సిటీ కబ్జాలో వున్న సర్వే నెంబర్ 189/1,203 లలో ప్రతి కుటుంబానికి 60 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించారన్నారు. ఇప్పుడు ఆ భూమి రామోజీ ఫిల్మ్ సిటీ ఆదీనం లో అక్రమ కబ్జాలో ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రామోజీ ఫిల్మ్ సిటీ లో లక్ష నాగళ్ళతో ఫిల్మ్ సిటీ ని దున్ని పేద ప్రజలకి పంచుతానన్న కెసిఆర్ మాటలకే పరిమితమ య్యారన్నారు.ఇప్పుడు ప్రజాప్రభుత్వం అని చెప్పు కుంటున్న రేవంత్ సర్కార్ కూడా ఈ భూమిని కబ్జా కోరుల నుండి విముక్తి చేయకుంటే గత పాలకుల కి మీకు తేడా లేదని అన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు కావలి నర్సింహా మాట్లాడుతు ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలాలను వెంటనే పేద ప్రజలకి ఇచ్చి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు లేని పక్షం లో వేలాది మందితో గుడిసెలు వేయించి భూపోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఇట్టి విషయం లో స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి స్పందించి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి పేదలకి ఇండ్ల పెట్టాలిప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల యాదిరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యురాలు పోచమోని నీలమ్మ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మెలుగు నర్సింహా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివరాల లక్ష్మయ్య నాయకులుబండనర్సింహా హనుమండ్లశ్రీహరి అంజయ్య సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్‌లో గుర్తు తెలియని మహిళ హత్య

## మృతురాలి చేతిపై యశోద పేరుతో పచ్చబొట్టు

పెద్దేముల్ ఏప్రిల్03(జనం సాక్షి) గుర్తుతెలియని మహిళను హత్య చేసిన సంఘటన పెద్దేముల్ మండలంలో కలకలంరేపింది. బుధవారం పెద్దేముల్ గ్రామ సమీపంలో పెద్ద కనాలు వద్ద కెనాల్ కాలువ సమీపంలో ని నీటి గుంతలో సుమారు 35 ఏండ్లు ఉన్న మహిళ మృతదేహం కనిపించింది.నీటి గుంటలో మృతదేహాన్ని గమనించిన స్థానికులు పెద్దేముల్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి,సిఐ నాగేష్,ఎస్సై గిరీలు ఘటన స్థలానికి చేరుకొని పరిసరాలను మృతురాలి వద్ద ఏమైనా ఆచూకీ లభ్యమవుతాదని క్షుణ్ణంగా పరిశీలించారు. మృతురాలి చేతిపై యశోద అనే పేరుతో పచ్చబొట్టు ఉందన్నారు.అలాగే మహిళముఖంను, ఎడమ చెయ్యిని కాల్చిన ఆనవాళ్లు ఉన్నాయని తెలిపారు. మృతురాలి డెడ్ బాడీని తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. మృతురాలి ఆచూకీ తెలిస్తే ఈ నంబర్లకు 87125670053, 87125670051, సమాచారం అందించాలని పెద్దేముల్ ఎస్సై శ్రీధర్ రెడ్డి సూచించారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయం

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి.
- బొంరాస్ పేట,దుద్యాల మండలాల్లో సన్న బియ్యం పంపిణీ షురూ.



**బొంరాస్ పేట,ఏప్రిల్ 2 (జనం సాక్షి):** పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక నిర్ణయమని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం బొంరాస్ పేట,బురాన్ పూర్,దుద్యాల మండల కేంద్రాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించి, కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దుద్యాల తహశీల్దార్ కిషన్ నాయక్,డిప్యూటీ తహసిల్దార్ వీరేష్ బాబు, పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్,నాయకులు వెంకట్ రాములు గౌడ్,రాంచంద్రారెడ్డి,నర్సింహా నాయుడు,మల్లేష్,ఆర్ఐ శిరీష,రాములు,రవి గౌడ్,మల్లికార్జున్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్, జిల్లా నాయకులు మెరుగు వెంకటయ్య,పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



# రాజీవ్ యువ వికాస్ ఈ నెల 14 వరకు ధరఖాస్తు చేసుకోవచ్చు : మండల అభివృద్ధి అధికారి సంధ్య

**మొయినాబాద్, ఏప్రిల్ 2 (జనన సాక్షి):** గ్రామీణ నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి ఈ నెల 14వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవచ్చునని మండల అభివృద్ధి అధికారి సంధ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు సబ్సిడీ కింద రుణాలు ఇవ్వడానికి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి ప్రభుత్వం ఈ నెల 5వ తేదీ వరకు గడువు నిర్ణయించింది కానీ ఆ గడువును 14వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవచ్చునని ప్రభుత్వం ద్వారా విడుదలైందని ఆమె తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధరఖాస్తు చేసుకునే ప్రతి అభ్యర్థి ఆధార్ కార్డు, కుల, ఆధాయ దృవీకరణ పత్రం తప్పనిసరి(అన్ని కులాల వారికి), పాన్ కార్డు, ఫోటో, లబ్ధిదారుడి ఫోన్ నెంబర్ తప్పనిసరి ఉండాలని సూచించారు. ఈ నెల 14వ తేదీ వరకు అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

కోఆర్డినేటర్ చెరుకూరి రాజులు మాట్లాడుతూ... ప్రవీణ్ పగడాల మరణం సాధారణమైంధి కాదని, అది ముమ్మాటికీ హత్యేనని అన్నారు. ఆయన మరణించి ఇన్ని రోజులు కావోస్తున్నా ఇంతవరకు పోస్టుమార్టం రిపోర్టు రాలేదన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల రాజమండ్రి ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం యావత్ క్రైస్తవ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. వారి మరణం అనేక అనుమానాలకు తావుతీస్తుందని, సమగ్ర విచారణ జరిపించి నిజాలు క్రైస్తవ లోకానికి వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశ ప్రజాస్వామ్య లౌకిక దేశమని ఇక్కడ ఎవరు ఏ మతాన్ని అయినా స్వీకరించవచ్చు, అలాగే ఎవరి మత బోధనలు వారు చేసుకోవచ్చు, ఎవరినైనా కించపరిచే విధంగా వ్యాఖ్యాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప హత్య చేసే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. మనకు న్యాయస్థానలు ఉన్నాయని, ఈ విధమైన హత్యల చర్యలు మంచివి కావని, ఇలాంటి వాటిని ప్రభుత్వాలు ప్రోత్సహించకూడదని, మతోన్మాదాన్ని అంతం చేయాలని, పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతి పట్ల క్రైస్తవ సమాజం దిగ్భ్రాంతికి గురైందని, ప్రభుత్వాలు ఈ మరణంపై సమగ్ర విచారణ చేసి, హత్య లేక ప్రమదామా, నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అతని మృతిపట్ల కర్రలతో కొట్టినట్లు బూటు కాళ్ళతో కొట్టినట్లు గుర్తులు ఉన్నట్లు పరిశీలనలో తేలిందన్నారు. ఇలాంటి జరగకుండా ఒక వేళ అది హత్య అయితే నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి దేవకుమార్, పాస్టర్స్ ప్రకాష్, కరుణాకర్, రవికుమార్, సంజీవ, పి.క్రిస్టఫర్, అజయ్ కుమార్, జైరాజ్, జయకుమార్, సైమన్ పీటర్, వివిధ సంఘాల క్రైస్తవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# కేవీపీఎస్ జిల్లా వర్క్ షాప్‌ని జయప్రదం చేయాలి

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య తెలిపారు.శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ నేటికి కుల వివక్ష అంటరానితనం కొనసాగడం మన దేశ దీనస్థితికి నిదర్శనమన్నారు.కులవివక్షను నిర్మూలించే బాధ్యత పాలకవర్గాలదే అయినప్పటికి కులాలను సైతం తమ ఓటు బ్యాంకుగా వాడుకొని ఆ ప్రజలు అ నుభవిస్తున్న వివక్షను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కుల వివక్షను రూపుమాపడానికి పూలే అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలనే ఉద్దేశంతో కేవీపీఎస్ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సన్నద్ధమవుతుందన్నారు.ఈ పోరాటాలలో ప్రజలు పౌర సమాజం పాల్గొని కుల వివక్ష లేని అంతిమంగా కులంలేని సమాజం వైపు ప్రయాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మైపాల్,ఎడ్ల సురేష్,కేవీపీస్ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు వరం

## మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు



**యాచారం, మార్చి 2 ( జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా లబ్దిదారులకు ఉచితంగా అందజేస్తున్న నాణ్య మైన సన్న బియ్యం నిరుపేద ప్రజలకు వరమని మాజీ రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామంలోని రేషన్ షాప్ లో లబ్దిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత్ జోడోయాత్రలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ షాపుల్లో సన్నబియాన్ని ఇచ్చే పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం దేశానికే ఆదర్శమన్నారు. గత పది సంవత్సరాల కాలంలో రేషన్ బియ్యం పూర్తిగా దుర్వినియోగం అయిందన్నారు. సన్న బియ్యం అందించడం ద్వారా పేద ప్రజలకు ప్రతినెల 2 వేల రూపాయల లబ్ధి జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పాటు పడుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకుంది అన్నారు. రేషన్ డీలర్లు లబ్దిదారులకు తూనికలలో మోసాలకు పాల్పడకుండా నాణ్యమైన బియ్యాన్ని అందించాలన్నారు. సివిల్ సప్లై అధికారులు ఎప్పటిక ప్పుడు రేషన్ షాపులల్లో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడేళ్ల వెంకట్ రెడ్డి, జోగిరెడ్డి, మల్లారెడ్డి,నర్రె శ్రీశైలం, షాహిద్, సాజిద్ పాల్గొన్నారు.

# చిలుకనగర్‌లో పాపన్న 315వ వర్ధంతి కార్యక్రమం

**ఉప్పల్ ఏప్రిల్ 2 (జనం సాక్షి):** ఉప్పల్ నియోజకవర్గం చిలుకనగర్ డివిజన్ లో పాపన్న విగ్రహం దగ్గర సర్దార్ సర్వాయి పాపన్న సేన నేర్ధం భాస్కర్ గౌడ్, గజ్జెల సత్యరాజ్ గౌడ్, బూత్కూరి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న 315 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు రంగు బాలలక్ష్మి, బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, ముఖ్య అతిథులుగా విచ్చేసి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# పేదలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

### కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎం. గౌసన్



**కొడంగల్ ,ఏప్రిల్ 02 (జనం సాక్షి):** దేశ చరిత్రలోనే పేదలకు ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేదల సంక్షేమం అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎం. గౌసన్ అన్నారు. రేషన్ ద్వారా పేదలకు బియ్యం పంపిణీ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభి ంచిన సందర్భంగా బుధవారం రోజున విలేకరులతో మాట్లాడిన ఆయన ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలని లక్ష్యంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తే ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు పేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు కుటుంబంలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ద్వారా 6 కిలోల సన్న బియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కృషితో అటు సంక్షేమం ఇటు అభివృద్ధి పనులు జరుగుతున్నాయ న్నారు. వందల కోట్ల నిధులతో ఇప్పటికే కొడంగల్ మున్సిపాలిటీలో మరియు కొడంగల్ మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.

# ఢిల్లీ బీసీ ధర్నాలో మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 2(జనంసాక్షి) :** ఢిల్లీ జంతర్మంతర్ వద్ద బీసీ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో మంత్రులు కొండా సురేఖ పొన్నం ప్రభాకర్ గౌడ్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ శ్రీనివాస్‌లతో మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేరు జితేందర్ హాజరై ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పిస్తూ తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లును పార్లమెంటులో అమలు చేసిన ఇంతవరకు ధర్నా కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**అల్వాల్, ఏప్రిల్ 2(జనంసాక్షి):** ఓల్డ్ ఆల్వాల్ ఇందిరా గాంధీ చౌరస్తాలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘ సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు అని కొనియాడారు. బడుగులు ఏకమైతే బహుజన రాజ్యం సాధ్యమవుతుందని ఆయన నిరూపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మ అశోక్ రెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, సత్తయ్య గౌడ్, నీమూరి సాయిరాం గౌడ్, శరత్ కుమార్, వేణుగోపాల్ గౌడ్, అంజయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే, స్థానిక నాయకులు నాగేశ్వరరావు, ఉదయ్ కుమార్, వీనస్ మేరీ, శకుంతల నాయుడు, రమాదేవి, నిర్మల తదితరులు హాజరయ్యారు.






# ఇంటొ్సా లెవెల్-2 పరీక్షలో శ్రీ చైతన్య పాఠశాల హవా

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 02 (జనంసాక్షి) :** జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో తమకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించుకున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు మరోమారు తమ సత్తాను యధావిధిగా చాటుకున్నాయి. శేరిలింగంపల్లి శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ కె. వాణి ప్రసాద్ బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్(ఇంటొ్సా) లెవెల్-2 పరీక్షలు శ్రీ చైతన్య పాఠశాల శేరిలింగంపల్లి శాఖ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరచడం జరిగిందని తెలిపారు. ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ లెవెల్-2 పోటీ పరీక్షలలో తమ పాఠశాల విద్యార్థులైన రిత్విక్ గ్రాండ్ ప్రైజులు సాధించి ల్యాప్టాప్ ను బహుమతిగా సొంతం చేసుకోవడం జరిగిందని, వరుణ్, నిఖిల్ శ్రీమాన్, జయకృష్ణ, లాస్య శ్రీ, సహస్ర, శ్రీహిత్, మనిమోక్షిత్, అద్విక్ కుమార్, క్రిత్విక్ గౌడ్ మరియు అదిత్రీ తదితర విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, పంచమ స్థాయి బహుమతులను సాధించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో మొత్తం 244 మంది విద్యార్థులు బంగారు పథకాలను, 206 మంది విద్యార్థులు ఉత్తమ మెరిట్ సర్టిఫికెట్లను, 8 మంది విద్యార్థులు ప్రత్యేక బహుమతులను మరియు 65 మంది విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులను అందుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ వాణి ప్రసాద్ వివరించారు. ఈ క్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బంగారు పథకాలను, ప్రశంసా పత్రాలను అందజేసి ప్రత్యేకంగా అభినందిం చడం జరిగిందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం శివరామకృష్ణ, ప్రాంతీయ ఇన్చార్జి పద్మజ, జోనల్ కోఆర్డినేటర్ వెంకట శివ, అకాడమిక్ డీన్ రాజేష్, ప్రైమరీ ఇన్చార్జి మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉప్పల్ చౌరస్తాలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

**ఉప్పల్ ఏప్రిల్ 2 ( జనం సాక్షి):** ఉప్పల్ చౌరస్తా జీహెచ్ఎంసీ కార్యాలయా నికి ఆనుకుని ఉన్న బస్టాప్ లో జిల్లా సర్వీస్, సిటీ బస్సుల రద్దీ కారణంగా ని త్యం ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఉప్పల్ ట్రాఫిక్ జోన్ 1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ మల్లారెడ్డి కి సీపీఐ బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్, జీ. దామోదర్ రెడ్డి లు సంయుక్తంగా మాట్లాడారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలో ఘన నివాళి

**జవహర్ నగర్, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** స్వాతంత్ర్య సమరయోధుడు, బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా డిల్లీ అంబేద్కర్ ఆడిటోరియంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పూలమాలలు అర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, ఫిర్జాదిగూడ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, గుండ్ల పోచంపల్లి అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, ఘట్కేసర్ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్, ఈగ రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అనుసరణీ యమని, ఆయన చేసిన త్యాగాలు తరతరాలకు మార్గదర్శకమని అన్నారు. బహుజన హక్కుల కోసం పోరాడిన ఆయన స్ఫూర్తితో, సమాజంలో సమానత్వం, న్యాయం కాపాడేందుకు అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమానికి పలువురు, కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యారు. సమాజ హితసాధనలో అలుపెరుగని పోరాటం చేసిన సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించేందుకు అందరూ కృషి చేయాలని నాయకులు అన్నారు.

# ఆకట్టుకున్న మునిరంగ స్వామి పౌరాణిక నాటకం

- **పౌరాణిక నాటకం ద్వారా గ్రామాలలో స్నేహబంధం బలపడతది**
- **భజన మండలి ఆధ్వర్యంలో పలువురు నేతలకు ఘన సన్మానం**



**పెద్దెముల్ ఏప్రిల్ 2 (జనం సాక్షి) :** ఆకట్టుకున్న మునిరంగ స్వామి పౌరాణిక నాటకం, పౌరాణిక నాటకం ద్వారా గ్రామాలలో స్నేహబంధం బలపడుతుందని పలువురు నేతలు తెలిపారు. మునిరంగ స్వామి పౌరాణిక నాటకం నేర్పినటువంటి పంతులు కోట్ పల్లి మండలం ఇండోల్ గ్రామానికి చెందిన హనుమంతు పంతులు ఆధ్వర్యంలో,గోపాల్ పూర్ భజన మండలి గత కొన్ని నెలలుగా సాధన చేసి గత వారం రోజులుగా గ్రామంలో పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు.అలాగే మంగళవారం రాత్రి మునిరంగ స్వామి పౌరాణిక నాటకం ముగింపు సందర్భంగా పెద్దేముల్ మండల మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ రెడ్డి పాల్గొని 11 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.గ్రామ సీనియర్ నాయకుడుమాధారం.సంజీవరెడ్డి,11 వేల రూపాయలు, మాజీ డిసిసిబి చైర్మన్ రుద్రారం పి లక్ష్మారెడ్డి 10000 వేలు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ 5000 లంక నర్సింహులు 5000,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి 5000 రూపాయలు, పౌరాణిక నాటకానికి అందజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పౌరాణిక నాటకాల ద్వారా మనిషి సన్మార్గంలో నడవడానికి ఎంతో దోహదపడతాయని అన్నారు, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలతో పాటు విజ్ఞానాన్ని పంచే కార్యక్రమాలు చేయడం చాలా సంతోషమని అన్నారు.మునుముందు కూడా మంచి పౌరాణిక నాటకలతో ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం గోపాలపూర్ గ్రామ భజన మండలి భక్తులు,నాయకులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొ న్నవారు. నాగులపల్లి పి శ్రీనివాస్ రెడ్డి. నారాయణ, కృష్ణ, శ్రీనివాస్, మాణిక్యప్ప, నర్సిములు, కృష్ణప్ప, హన్మంతు, అనంతయ్య, నర్సిములు, గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యం

### గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు



**చేవెళ్ల,ఏప్రిల్ 2 (జనంసాక్షి):** పేదల సంక్షేమమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా బుధవారం చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు గ్రామస్తులకు ఉచిత బియ్యని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రతి నిరుపేదకు కడుపునిండా నాణ్యమైన సన్న బియ్యం బువ్వను అందించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. అలాగే ఈ పథకం పక్కదారి పట్టకుండా ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతి ఒక్క లబ్ధిదారులు ఈ సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సత్తయ్య గౌడ్, డీలర్ ఎండి సలీం, సల్మాన్ ఖాన్, శివ కుమార్ యాదవ్, కె అరుణ్ యాదవ్, కే .మహేష్ గౌడ్, ఎండి అక్రమ్, పాషా, ఎండి ఆసిఫ్, జి రాఘవరెడ్డి, జి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మత సామ్రాస్యానికి ప్రతీక ఈద్ మిలాప్

## మైనార్టీ నాయకులు న్యాయవాది జిలాని



**తాండూరు ఎప్రిల్ 2(జనంసాక్షి) :** మత సామ్రాస్యానికి ప్రతీక ఈద్ మిలాప్ అని మైనార్టీ నాయకులు న్యాయవాది జిలాని పేర్కొన్నారు. బుధవారం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో 8 వ వార్డు ప్రగతి పాఠశాల లో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్ మిలాప్ వలన ప్రజల మధ్య మత సామ్రాస్యం పెంపొందుతుందని అన్నారు. ఒకరితో ఒకరు కలుసుకోవడం పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం ఈద్ మిలాప్ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈద్ మిలాప్ వలన మతాల మధ్య సామ్రాస్యం మరియు సహనం ఏర్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు న్యాయవాది జిలాని ఇనాయత్ పాషా వడ్డే శ్రీనివాస్ యూసుఫ్ వాజిద్ మియా బాబాసాహెబ్ నాస ర్ ఖాన్ యాసర్ తాహెర్ పాషా శ్రీనివాస్ సంజయ్ గౌడ్ ఎలమంద రాజు గౌడ్ రాములు సుధీర్ గోపాల్ సలీం భాయ్ వెంకట్ మల్లు స్వామి జై శ్రీ సుమలత లక్ష్మి పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**చేవెళ్ల, ఏప్రిల్ 02 (జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలని టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు ప్రకాష్ గౌడ్ తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315వ వర్ధంతిని పురస్కరించుకొని చేవెళ్లలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, చేవెళ్ల మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాలయ్య, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్, యువ నాయకులు సాయికిరణ్ గౌడ్, సాయి వంశి గౌడ్, అంజన్ గౌడ్, నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# వ్యక్తి నిర్మాణం.. సమాజహితం కోసం పనిచేయాలి

- మండల నూతన నూతన భజరంగ్ దళ్ కమిటీ ఎన్నిక



**మొయినాబాద్, జనం సాక్షి :**
వ్యక్తి నిర్మాణం.. సమాజ హితం కోసం పనిచేయాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ పాలమూరు విభాగ్ సంయోజక్ గూడెం రమేష్ పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్, భజ రంగ్ దళ్ అధ్వర్యంలో మెయినాబాద్ మండల భజరంగ్ దళ్ నూతన కమిటీని బుధవారం ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో గూడెం రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణం.. సమాజ హితం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం పనిచేయాలని సూచించారు. హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను ఆరికట్టాలని అందరూ ఐక్యంగా ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ సనాతన ధర్మ పరిరక్షణ కోసం పనిచేయాలని సూచించారు. దేశ రక్షణలో ప్రతి ఒక్కరూ బాగస్వాములవ్వాలని సూచించారు. భజరంగ్ దళ్ మండల సంయోజక్(అద్యక్షుని)గా విజయ్ పాండు, సహా సంయోజాక్ శ్రీధర్, శ్రావణ్, విద్యార్థి ప్రముఖ్ గా సాయికోటి, నితిన్, బిందు కిరణ్, సురక్ష ప్రముఖ్ శివకుమార్, బలోపాసన ప్రముఖ్ శివయాదవ్, సాప్తాహిక్ మిలన్ ప్రముఖ్ భరత్ యాదవ్, గోరక్ష ప్రముఖ్ నరేందర్ రెడ్డి, శ్రీనివాస్లను మండల నూతన కమిటీలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భజ్ రంగ్ దళ్ అనంతగిరి జిల్లా సహా ప్రముఖ్ రమేష్ చారి, విశ్వహిందూ పరిషత్ గో సురక్ష ప్రముఖ్ కాసుల సురేష్ గౌడ్, మండల పూర్వపు భజ్ రంగ్ దళ్ కార్యకర్తలు పాలోన్నారు.

## బహుజన రాజ్యాధికారం కోసం

# పాపన్న గౌడ్ పోరాటం స్ఫూర్తిదాయకం



**ఇబ్రహీంపట్నం,మార్చ్ 2(జనం సాక్షి)**
బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం నేతలు అన్నారు. పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను ఇబ్రహీంపట్నం గౌడ సంఘం అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులు, ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్ల ఐలేష్ గౌడ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బహుజన రాజ్యాధికారం కోసం పాపన్న గౌడ్ ఉద్యమించిన తీరు ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. నాటి పాలకులను ఎదిరించి, సామాన్యులకు న్యాయం జరిగేలా పోరాటం చేసిన గొప్ప యోధుడని కొనియాడారు. ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని, పాపన్న బాటలో బహుజనులు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు జి శివ గౌడ్, మహేష్ గౌడ్, కిరణ్ గౌడ్, భాస్కర్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, భాను గౌడ్, శివ గౌడ్, సాయి గౌడ్ తదితరులు పాల్గొనారు.

# సుభాష్ నగర్‌లో చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**అల్వాల్, ఏప్రిల్ 2(జనంసాక్షి):** వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని నీరు అందించేందుకు అల్వాల్ సర్కిల్ వెంకటపురం సుభాష్ నగర్‌లో చలివేంద్రమును మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, టీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, మోసిన్, శ్రీనివాస్, సంపత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆత్మగౌరవ పథకం



**మొయినాబాద్ ఏప్రిల్ 02 జనం సాక్షి :**
సన్న బియ్యం నిరుపేదల ఆత్మగౌరవ పథకం అని. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సర్దార్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కనకమామిడి గ్రామంలో రేషన్ లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గోని లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీష్ఠాత్మకంగా చేపట్టిన చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అప్పట్లో దొడ్డు బియ్యం ఇస్తే వాడుకునే పరిస్థితి ఉండేది.. కాదని సన్నబియ్యంతో పేదల ఆకలి తీరుతుందన్నారు. సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మర్రి రవిందర్రెడ్డి మాజీ సర్పంచ్లు జనార్ధన్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఆలూరి రాములు, డీలర్ అనంతరెడ్డి రేషన్కార్డు లబ్దిదారులు పాల్గోన్నారు.

## గచ్చిబౌలి హెచ్‌సియూలో

# ప్రకృతి విధ్వంసం ఆగాలి

**ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలి.**

**హెూమం నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్.**



**శంషాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** గచ్చిబౌలి హెచ్ సియూలో ప్రకృతి విధ్వంసంనికి కారణమైన రాష్ట్ర ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంషాబాద్ మండలం నర్కుడా గ్రామంలోని అభయ ఆంజనేయ స్వామి ప్రాంగణంలో బుధవారం గణపతి హెూమం నిర్వహించారు. మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు విద్యార్థుల యూనివర్సిటీ భూములను కాపాడాలన్నా రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు అధికారంలోకి రాగానే హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ భూములను అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ముంచడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూనుకున్నారు. రాష్ట్రం ఏమైనా పర్వాలేదు తమ పార్టీ నాయకుల జేబులు నింపుకోవాలన తాపత్రయం కనిపిస్తుందన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి సెంటర్ యూనివర్సిటీ భూముల జోలికి వస్తే బిజెపి పార్టీ సహించబోదని హెచ్చరించారు.